జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం



## భద్రాద్రి కొత్తగూడెం

శనివారం | 8 | నవంబర్ | 2025 ◆ పేజీలు : 5


## 150 వసంతాల వందేమాతర గేయ వేడుకలు

- ప్రభుత్వ, ప్రైవేటు, కార్యాలయాలు పాఠశాలల్లో సామూహిక వందేమాతర గేయ ఆలాపనలు
- సామూహిక వందేమాతర పూర్తి గేయ ఆలాపన




**ఇల్లెందు, నవంబర్ 7, ప్రజాజ్యోతి:** స్వాతంత్ర పోరాట ఉద్యమ స్ఫూర్తికి ఊతమిచ్చిన వందేమాతర గేయాన్ని బంకిం చంద్ర చటర్జీ రచించి నేటికీ 150 వసంతాలు పూర్తయింది. 150 వసంతాల వందేమాతర గేయానికి దేశవ్యాప్తంగా శుక్రవారం ఉదయం 10 గంటలకు సామూహిక వందే మాతర పూర్తి గేయాన్ని దేశవ్యాప్తంగా వివిధ ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు పాఠశాలల్లో ఏకకంఠంతో గీతాలాపన చేశారు. ముక్తకంఠంతో గేయాన్ని ఆలాపిస్తున్న

మిగతా 2 లో...

- నామఫలకం లేని పల్లె ప్రకృతి వనం...
- పల్లె ప్రకృతి వనం చుట్టూ పిచ్చి మొక్కలు
- తెరుచుకోని ప్రకృతి వనం గేట్లు
- సేద తీరేందుకు లేని వసతులు
- పట్టించుకోని అధికారులు
- అంధకారంలో పల్లె ప్రకృతి వనం



# పల్లె ప్రకృతి వనం.. కళావిహీనం...!

**చర్ల, నవంబర్ 7 (ప్రజాజ్యోతి ):** తెలంగాణ రాష్ట్రంలో గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు తెలంగాణలోని ప్రతి గ్రామంలో హరితవనంలో భాగంగా చెట్లను పెంచి పర్యావరణాన్ని రక్షించి తద్వారా పర్యావరణ కాలుష్యాన్ని తగ్గించి పచ్చదనాన్ని పెంచే క్రమంలో ప్రతి మండలంలో పంచాయతీ పరిధిలో పల్లె ప్రకృతి వనాలను ఏర్పాటు చేయడం జరిగినది. అదే క్రమంలో చర్ల మండలంలో కూడా పల్లె ప్రకృతి వనాలని ఏర్పాటు చేసారు .ఈ పల్లె ప్రకృతి వనంలో ఎత్తయిన చెట్లను పూల మొక్కలను పెంచి ప్రజలను ఆకర్షించే విధంగా ప్రకృతిని కాపాడుకునేలాగా పచ్చదనాన్ని పరిరక్షించి మండల వాసులకు

మిగతా 2 లో...



## నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండాలి: ఎస్పీ

**100 డయల్ ఫోన్ రాగానే తక్షణమే బాధితులకు అండగా ఉండాలి**

**లక్ష్మిదేవిపల్లి పోలీస్ స్టేషన్ సందర్శించిన ఎస్పీ రోహిత్ రాజు**

**కొత్తగూడెం నవంబర్ 7 (ప్రజాజ్యోతి ):** లక్ష్మీదేవిపల్లి పోలీస్ స్టేషన్ ను జిల్లా ఎస్పీ రోహిత్ రాజు శుక్రవారం సందర్శించారు.ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించారు.అనంతరం అక్కడ ఉన్న పోలీస్ అధికారులకు, సిబ్బందికి పలు సూచనలు చేశారు.పోలీస్ స్టేషన్ పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని,వివిధ సమస్యలతో పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితులకు న్యాయం చేకూర్చే విధంగా బాధ్యతగా మెలగాలని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన పలు కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు.పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని.అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై చట్టపరంగా

మిగతా 2 లో...

## ఏడుగురు మావోయిస్టులు లొంగుబాటు

- లొంగిపోయిన మావోయిస్టులపై 8 లక్షల రివార్డ్



**చర్ల, నవంబర్ 07, (ప్రజాజ్యోతి ):** తెలంగాణ చర్ల సరిహద్దు రాష్ట్రమైన ఛత్తీస్గఢ్ లో ఉదంటి ఏరియా కమిటీతో సంబంధం ఉన్న ఏడుగురు క్రియాశీల నక్సలైట్లు శుక్రవారం గరియాబంద్ లో లొంగిపోయారు. ప్రభుత్వం లొంగుబాటు పునరావాస విధానం గరియాబంద్ పోలీసుల నిరంతర విజ్ఞప్తితో ప్రభావితమై ఈ నక్సలైట్లు జన జీవన స్రవంతిలోకి తిరిగి వచ్చారని సమాచారం . నక్సలైట్లు హింసా మార్గాన్ని విడిచిపెట్టి సమాజంలోకి చేరాలని నిర్ణయించుకున్నారని వర్గాలు తెలిపాయి. లొంగిపోవడానికి వెళ్ళిన వారిలో ఉదంటి ప్రాంత కమాండర్ సునీల్

మిగతా 2 లో...

# ఆయన తీరుపై... ఆగ్రహం...



- ప్రజాజ్యోతి కథనంపై ఉన్నతాధికారుల దృష్టి
- యాక్షన్ లోకి దిగిన తహసీల్దార్
- బదిలీ ఖాయం అన్న ప్రచారం

కార్యాలయానికి వచ్చే ప్రజలతో అహంకార ధోరణితో, అవమానకరంగా వ్యవహరిస్తున్న ఒక ఉద్యోగిపై ప్రజాజ్యోతి ప్రచురించిన “ఆయన తీరు ఆక్షేపం” కథనానికి జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున స్పందన లభించింది. సామాన్య ప్రజలకు ఇబ్బందులు కలిగించే ఇలాంటి వ్యవహారంపై వచ్చిన ఫిర్యాదులు, మీడియా వార్తలతో కలిసి ఉన్నతాధికారుల దృష్టిని ఆకర్షించాయి. ఈ నేపథ్యంలో తహసీల్దార్ ధనియాల వెంకటేశ్వర్లు శుక్రవారం కార్యాలయంలో అంతర్గత విచారణ జరిపి, అతని నుంచి వివరణ కోరినట్లు తెలుస్తోంది.

● భద్రాచలం, ప్రజాజ్యోతి

2 లో..

## 150 వసంతాల వందేమాతర గేయ వేడుకలు



(మొదటి పేజీ తరువాయి... )
సమయంలో ఒక్కసారిగా దేశ సమైక్యత సౌభాతృత్వ వెలివేరిసింది. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ వందేమాతర గేయాన్ని రచించిన రచయిత గురించి వివరించడం జరిగింది. అయితే ఇప్పటివరకు వందేమాతర గీతం కొంతవరకు మాత్రమే తెలిసిన తరుణంలో ఈరోజు పూర్తి గేయాన్ని పాడటం విశేషం. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ చింత శ్రీకాంత్, మార్గదర్శిని పాఠశాల డైరెక్టర్ యాదగిరి రాంబాబు లు మాట్లాడుతూ వందేమాతర గీతం 150 ఏళ్లుగా భారతీయుల హృదయాలు సజీవంగా ఆలపిస్తూనే ఉండడం గర్వకారణమన్నారు. ఇప్పటివరకు వందేమాతర గీతం కొద్ది భాగాన్ని మాత్రమే వాడుకున్నామని ఇకపై గేయం పూర్తిగా వాడుకోవాల్సిన ఆవశ్యకత ఏర్పడిందని విద్యార్థులు అందరూ వందేమాతర గేయాన్ని పూర్తిగా నేర్చుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండాలి: ఎస్పీ



(మొదటి పేజీ తరువాయి... )
కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు.ప్రజలు సైబర్ నేరాల బారిన పడకుండా నిత్యం పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాలలో అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని తెలిపారు. పెట్రోలింగ్, బ్లూ కోల్ట్స్ వాహనాలతో సంచరిస్తూ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండాలని,పోలీస్ అధికారులు,సిబ్బంది వృత్తిపరమైన మరియు వ్యక్తిగత సమస్యలను ఎలాంటివి తలెత్తినా వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్,చుంచుపల్లి సీఐ వెంకటేశ్వర్లు, ఎస్సైలు రమణారెడ్డి,చంద్రశేఖర్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## మావోయిస్టులు లొంగుబాటు

(మొదటి పేజీ తరువాయి... )
కార్యదర్శి అరీనా ఉన్నారు, వీరికి ఒక్కొక్కరికి రూ. 8 లక్షల రివార్డులు ప్రకటించారు. వారితో పాటు కమిటీ సభ్యులు లుద్రాన్, విద్య, నందిని, మలేష్ ఉన్నారు, వీరికి ఒక్కొక్కరికి రూ. 5 లక్షల రివార్డులు ప్రకటించారు. దీనితో పాటు, రూ. 1 లక్ష రివార్డు ఉన్న కాంతి కూడా లొంగిపోవడానికి వెళ్ళాడు. అతని వద్ద ఒక ఎస్ ఎల్ ఆర్ , మూడు ఐ యెన్ ఎస్ ఏ ఎస్ , ఒక సింగిల్ షాట్ వెపన్ లను అధికారులకు అప్పగించారు .

# పల్లె ప్రకృతి వనం.. కళావిహీనం...!

(మొదటి పేజీ తరువాయి... )
సేద తీరేందుకు పల్లె ప్రకృతి వనం ఉపయోగపడుతుందని వారికి సదుపాయాలు అందించే దిశగా ఏర్పాటు చేశారు. చూపరులను ఆకట్టుకునే విధంగా పరిశుభ్రమైన వాతావరణంలో మొక్కలను పెంచడం పల్లె ప్రకృతి వనం యొక్క ముఖ్య ఉద్దేశ్యం. ప్రభుత్వాలు మారి పాలకులు మారి మండలంలోని పల్లె ప్రకృతి వనాల చుట్టూ పిచ్చి మొక్కలతో దర్శనమిస్తున్నాయి . ప్రజలకు ఆహ్లాదకరంగా పచ్చదనాన్ని పరిరక్షించే విధంగా చూడాల్సిన అధికారులు పట్టించుకోకుండా పల్లె ప్రకృతి వనాలపై దృష్టి సారించటంలేదని మండల వాసులు వాపోతున్నారు .చర్ల మండలంలోని రాళ్ల గూడెం లోని కేశవాపురం పంచాయతీ పరిధిలో పల్లె ప్రకృతి వనమా లేక పిచ్చి మొక్కల స్థలమా అన్నట్టు దర్శనమిస్తున్నది. కేశవాపురం పంచాయతీ పరిధిలో ఈ పల్లె ప్రకృతి వనానికి నామఫలకం కూడా లేకపోవడం పల్లె ప్రకృతి వనం చుట్టూ పిచ్చి మొక్కలు గేట్లు తెరుచుకోకుండా మూసి ఉండటం ప్రజలకు సేద తీరేందుకు అందుబాటులో లేకపోవడంతో రాళ్ల గూడెం వాసులు పల్లె ప్రకృతి వనం ఉపయోగించుకోలేని పరిస్థితి అని గత ప్రభుత్వం ప్రకృతి వనాలను పెంచి పచ్చదనాన్ని పెంపొందించి ప్రజలకు అందుబాటులో సాయంత్రం వేళలో ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందించే దిశగా ఏర్పాట్లు చేసినప్పటికీ పాలకులు మారిన తర్వాత పూర్తిగా పల్లె ప్రకృతి వానాలు పోషణ కరువైందని ప్రజలు అంటున్నారు .పల్లె ప్రకృతి వనంలో వెళ్ళేందుకు కనీస సదుపాయాలు అందుబాటులో లేవని సేద తీరేందుకు షెడ్డు కానీ బెంచీలు సదుపాయం కూడా లేదని విద్యుత్ లైట్స్ కూడా లేవని ఏదైతే గత ప్రభుత్వం పర్యావరణాన్ని పరిరక్షించి పచ్చదనని పెంపొందించే లక్ష్యంగా ఏర్పాటు చేసిన ఈ పల్లె ప్రకృతి వనాలు నేడు మూతపడుతున్నాయని అంటున్నారు.ప్రభుత్వ అధికారులు పంచాయతీ అధికారులు పల్లె ప్రకృతి వనాలని అభివృద్ధి చేసి పచ్చదనాన్ని పెంపొందించి పర్యావరణ కాలుష్యాన్ని కాపాడి మండల వాసులకు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించే దిశగా చర్యలు తీసుకోవాలని మండల వాసులు కోరుకుంటున్నారు.



పల్లె ప్రకృతి వనం గురించి కోరం రమేష్ మాట్లాడుతూ కేశవాపురం పంచాయతీ రాళ్ల గూడెం పల్లె ప్రకృతి వనం భూములంక పల్లె ప్రకృతి వనాలు పిచ్చి మొక్కల స్థలాల అన్నట్టు దర్శనమిస్తున్నవి అని గతంలో సర్పంచులు ఉన్న సమయంలో పల్లె ప్రకృతి వనాలను పట్టించుకున్నారు అని నేడు అధికారులకు ఎన్నిసార్లు విన్నవించుకున్న నిధులు లేవంటూ పట్టించుకోవటం లేదు అని అన్నారు . పూర్తిగా పల్లె ప్రకృతి వనాల పోషణ కరువైందని అంధకారంలో పల్లె ప్రకృతి వనం ఉందని మండల వాసులు సేద తీరేందుకు సదుపాయాలు లేవని అధికారులు ప్రత్యేక దృష్టి సారించి కేశవపురం పంచాయితీ రాళ్ల గూడెం పల్లె ప్రకృతి వనాన్ని అభివృద్ధి చేయాలని కోరారు .

# ఆయన తీరుపై... ఆగ్రహం...



- ప్రజాజ్యోతి కథనంపై ఉన్నతాధికారుల దృష్టి
- యాక్షన్ లోకి దిగిన తహసీల్దార్
- బదిలీ ఖాయం అన్న ప్రచారం

**కార్యాలయానికి వచ్చే ప్రజలతో అహంకార ధోరణితో, అవమానకరంగా వ్యవహరిస్తున్న ఒక ఉద్యోగిపై ప్రజాజ్యోతి ప్రచురించిన "ఆయన తీరు ఆక్షేపం" కథనానికి జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున స్పందన లభించింది. సామాన్య ప్రజలకు ఇబ్బందులు కలిగించే ఇలాంటి వ్యవహారంపై వచ్చిన ఫిర్యాదులు, మీడియా వార్తలతో కలిసి ఉన్నతాధికారుల దృష్టిని ఆకర్షించాయి. ఈ నేపథ్యంలో తహసీల్దార్ ధనియాల వెంకటేశ్వర్లు శుక్రవారం కార్యాలయంలో అంతర్గత విచారణ జరిపి, అతని నుంచి వివరణ కోరినట్లు తెలుస్తోంది.**

**● భద్రాచలం, ప్రజాజ్యోతి**

ప్రజా సేవను దూరం చేసే విధానాలు, ఫైళ్లను అనవసరంగా ఆలస్యం చేయడం, "నా రూటే సపరేట్...నన్నెవరూ ఆపలేరు" అంటూ మాట్లాడటం, సామాన్య ప్రజలను తక్కువగా చూడటం వంటి ఆరోపణలన్నీ విచారణకు అంశాలయ్యాయి. ఈ నేపథ్యంలోనే తహసీల్దార్ నివేదికను సైతం ఉన్నతాధికారులకు పంపినట్లు సమాచారం. త్వరలోనే సదరు ఉద్యోగిపై శాఖాపరమైన కఠిన చర్యలు, బదిలీ అయ్యే అవకాశాలు బలంగా ఉన్నాయని విశ్వసనీయ వర్గాలు చెబుతున్నాయి. ప్రజలకు సేవ అందించాల్సిన కార్యాలయంలో అవరోధాలు సృష్టించే ధోరణి ఇక సహించబడదనే హెచ్చరికను సైతం తాహసిల్దార్ వెలువడించారనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఈ పరిణామాలతో ఇకనైనా భద్రాచలం తహసీల్దార్ కార్యాలయంలో సేవలు మరింత పారదర్శకంగా, ప్రజలకు అనుకూలంగా మారతాయన్న ఆశాభావం వ్యక్తమవుతోంది.

## రహదారుల మరమ్మత్తులు పూర్తి చేయాలి

**ఇల్లందు, నవంబర్ 7, ప్రజాజ్యోతి:** గుంతలుగా మారిన రహదారులకు మరమ్మత్తులు చేయాలని మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దిండిగాల రాజేందర్ డిమాండ్ చేశారు. బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు పిలుపు మేరకు శుక్రవారం ఇల్లందు ఎమ్మెల్యే క్యాంపు కారాలయాన్ని ముట్టడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనాల మీద టాక్సీలు పెంచి డబ్బులు గుంజుతున్న ప్రభుత్వం రోడ్లను మరమ్మత్తులు చేయటంలో విఫలమైందని అగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి రెండేళ్లు కావస్తున్న రోడ్లమీద తట్టెడు మట్టి పోసిన పాపాన పోలేదని విమర్శించారు. జిల్లాలో డియంఎఫ్టి నిధులు పుష్కలంగా ఉన్నా వాటిని రోడ్ల అభివృద్ధి వైపు మళ్లించలేకపోవటం ఏమిటని ప్రశ్నించారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే స్పందించి రోడ్లను వెంటనే అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎస్ రంగనాథ్, అబ్దుల్ నభి, చీమల సత్యనారాయణ, బావ్ సింగ్ నాయక్, ఎర్రబెల్లి కిష్టయ్య, వసంతరావు, లలిత్ కుమార్ పాసి, మూలగుండ్ల ఉపేందర్, పరకపల్లి రవి, రాం లాల్ పాసి,. కడకంచి వీరస్వామి, రాచపల్లి శ్రీను, యాకయ్య, సనా రాజేష్, అందూరి, ప్రసాద్, భీభి, నూర్జాన్, మదర్ బి, శ్యామ్, సుందరగిరి శీను, తాండ్ర వంశి, పుచ్చకాయల ఉదయ్ కుమార్, సునీల్, శ్రీకాంత్, చంటి, ముత్తయ్య, గడ్డం వెంకన్న, చీమల శ్రీను, ఇమ్రాన్, శివ, రసూల్, హరిప్రసాద్ యాదవ్, కమ్రు, ఖాజా, బాబా, విజయ్, రాజు నాగేశ్వరరావు, సాయి కుమార్, వీరు, శివ కృష్ణ, సత్యవతి, ముత్తమ్మ, నారాయణమ్మ, భాయమ్మ, ఈశ్వరమ్మ సాయి, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులకు టాలెంట్ టెస్ట్



**జూలూరుపాడు నవంబర్ 7 ప్రజాజ్యోతి:** జిల్లా జనవిజ్ఞాన వేదిక వారి రఆధ్వర్యంలో పాఠశాల స్థాయి చెక్కుముకి టాలెంట్ టెస్టునిర్వహించడం జరిగినది. ఈ పరీక్ష ద్వారా విద్యార్థిని విద్యార్థులకు సైన్స్ పట్ల సరియైన అవగాహన పెరుగుతుందని మూఢనమ్మకాలు మీద అవి విశ్వాసము కలిగి ఈ మూఢనమ్మకాలు సమాజంలో విద్యార్థిని విద్యార్థులకు సైన్స్ పరిజ్ఞానం మీద పరిసరాల మీద మంచి అవగాహన కలిగి మంచి సాంకేతికమైన విద్యలు రాణించుటకు అవకాశం ఉంటుందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు టి లక్ష్మీనరసయ్య విద్యార్థులకు వివరించడం జరిగినది ఇందులో గెలుపొందిన విజేతలకు ఈనెల 21వ తారీకున జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జూలూరుపాడు నందు మండల స్థాయి చెక్కిముకి టాలెంట్ టెస్ట్ ఉంటుందని తెలియజేసినారు ఈరోజు పాఠశాల స్థాయిలో సుమారుగా 50 మంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు భౌతిక శాస్త్ర ఉపాధ్యాయురాలు సూరపనేని శాంత కుమారి మరియు రామ్ శెట్టి శ్రీనివాసరావు పి రామనాథం ఎన్ గురుమూర్తి జి వెంకటేశ్వర్లు గారు ఎం ఉమా పి మా మహేశ్వరి గారు బి సునీత వి శకుంతల పాల్గొన్నారు.

## విద్యాసంస్థల బంద్ పై ప్రభుత్వం జోక్యం చేసుకోవాలి: పిడిఎస్యు




**కొత్తగూడెం, నవంబర్ 7 (ప్రజాజ్యోతి):** పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్,స్కాలర్ షిప్ లు ఇవ్వాలని కోరుతూ గత 3 రోజులుగా ప్రవేట్ విద్యాసంస్థలు రాష్ట్ర వ్యాప్తంగా విద్యా సంస్థల బంద్ నిర్వస్తున్నాయి.ఈ విద్యాసంస్థల బంద్ కు మద్దతుగా ప్రగశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బస్టాండ్ సెంటర్లో ప్రభుత్వ జీవో కాగితాలను దగ్ధం చేశారు. అనంతరం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు శ్యామ్ ప్రణయ్ మాట్లాడుతూ రాష్ట్రంలో 8500 కోట్ల రూపాయలు విద్యార్థుల స్కాలర్షిప్ రియంబర్స్మెంట్ పెండింగ్లో ఉన్నాయని దీనివలన అనేకమంది విద్యార్థులు విద్యను పూర్తి చేసి సర్టిఫికెట్లు ఇవ్వకుండా పై చదువులకు వెళ్లకుండా మిగిలి పోయారని, ఈ ఫీజు రీయింబర్స్మెంట్ అనేది విద్యార్థుల మీద ప్రధానంగా ప్రభావం చూపిస్తుందని తక్షణమే ఈ సమస్యను పరిష్కరించాలని విద్యాసంస్థల తోటి విద్యాసంస్థల తోటి ప్రభుత్వాలు చర్చలు జరిపి సమస్యని పరిష్కరించుకోవాలని లేనియెడల పిడిఎస్యు ఆధ్వర్యంలో ఆందోళన చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్ష కార్యదర్శులు సాగర్, సురేందర్, జీవన్, వర్షిత్, వరుణ్, రాము,రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయం:బండారి



**కొత్తగూడెం, నవంబర్ 7( ప్రజాజ్యోతి)** గాజుల బస్తీలో ప్రజల అవసరాలు దృష్ట్యా చాలా సంవత్సరాల నుండి విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయాలని కోరుతూ ఉండడంతో మాజీ కౌన్సిలర్ రుక్మంగాధర్ బండారి మున్సిపల్ అధికారుల దృష్టికి విద్యుత్ అధికారుల దృష్టికి తీసుకెళ్లి శుక్రవారం నూతన స్తంభాలు ఏర్పాటు చేశారు. కూలి లైన్ పాఠశాల సమీపంలో లబ్ధిదారిని అరిపినేని సుజాత ఇందిరమ్మ ఇల్లు మంజూరు కావడంతో తాజా మాజీ కౌన్సిలర్ బండారి కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో అర్పినేని శంకర్, సోమిరెడ్డి, రవి,కవిత తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ లో ఉన్న ఫీజు బకాయిలను చెల్లించాలి



**ఇల్లందు, నవంబర్ 7, ప్రజాజ్యోతి:** రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్,స్కాలర్షిప్లను వెంటనే విడుదల చేయాలని టిఎన్ఎస్ఎఫ్ నాయకులు చందవత్ రమేష్ బాబు, దాసరి గోపాలకృష్ణ లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా గడిచిన నాలుగు సంవత్సరాల నుండి ఫీజు బకాయిలు, స్కాలర్షిప్ లను విడుదల చేయకపోవడంతో ఒకవైపు విద్యార్థులు మరొకవైపు యాజమాన్యాలు, అధ్యాపకులు తీవ్రమైన ఇబ్బందులను ఎదుర్కోవడం జరుగుతుందని, ఐదు రోజుల నుండి ప్రైవేట్ విద్యాసంస్థలు బంద్ పాటిస్తున్న ప్రభుత్వం పాటించుకోవట్లేదని అగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించి పెండింగ్ ఫీజు బకాయలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. గతంలో టిడిపి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఉన్నప్పుడు ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి టీఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఫీజు పోరు యాత్రలో స్వయంగా పాల్గొని నాటి టిఆర్ఎస్ ప్రభుత్వాన్ని విమర్శించి పెండింగ్ బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేయడం జరిగిందని గుర్తు చేశారు. విద్యార్థుల సమస్యలు ముఖ్యమంత్రికి తెలుసని, విద్యా శాఖ ముఖ్యమంత్రి దగ్గరే ఉన్నందున ఫీజు బకాయిలను విడుదల చేసి విద్యార్థులకు న్యాయం చేయాలని కోరారు. వివిధ కోర్సులు పూర్తి చేసుకున్న విద్యార్థులకు వారికి సంబంధించిన సర్టిఫికెట్లను కళాశాలల నుండి పొందలేకపోతున్నారని యాజమాన్యాలు బకాయిలు వచ్చిన తర్వాత సర్టిఫికెట్లను ఇస్తామని అంటున్నాయని, దీనివలన ఉన్నత ఉద్యోగ అవకాశాలను కూడా కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వేలాదిమంది అధ్యాపకులు వివిధ కళాశాలలో పనిచేస్తున్నారని, వారికి వేతనాలు చెల్లించకపోవడంతో వారి కుటుంబాలు ఇబ్బందులు పడుతున్నాయని పేర్కొన్నారు. విజిలెన్స్ దాడుల పేరుతో కళాశాలలను బెదిరించడం సరికాదని ఫీజు బకాయిలను పూర్తిగా చెల్లించిన తర్వాత ఎలాంటి దాడులు చేసిన విద్యార్థు సంఘం స్వాగతిస్తామని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో నాయకులు మాటేలా రత్నాకర్, గుగులోత్ రాందాస్, గోగేలా రాజేష్, ముక్కు శ్రీవెద్, దేవర కొండ నవీన్, వినీత్ తదితరులు పాల్గొన్నారు..

## ఇసుక అక్రమ నిల్వలు సీజ్

- తహసిల్దార్ సమక్షంలో వేలం



**బూర్గంపహాడ్,నవంబర్ 7(ప్రజా జ్యోతి):** బూర్గంపహాడ్ మండలం బుడ్డగూడెం గ్రామంలో అక్రమంగా నిల్వ ఉంచిన 20 ట్రాక్టర్ల ఇసుకను గురువారం రెవిన్యూ అధికారులు సీజ్ చేశారు. అనంతరం తహశీల్దార్ ఆదేశాలతో రెవెన్యూ,పోలీస్ బృందం కలసి బుడ్డగూడెం ఇసుక రీచ్ వద్ద జేసిబి తో కందకాలు తవ్వించారు.కందకాలు పూడ్చి అక్రమ ఇసుక రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అనంతరం పట్టుబడిన ఇసుకను తహశీల్దార్ ప్రసాద్ సమక్షంలో వేలం నిర్వహించగా మోరంపల్లి బంజర గ్రామానికి చెందిన మూల బాలిరెడ్డి రూ.88000 దక్కించుకున్నాడు.ఈ కార్యక్రమంలో ఎస్ఐ మేడా ప్రసాద్,దేవ్ సింగ్, ఆర్ఐలు వీర్రాజు, నరసింహారావు, పోలీసు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## అంకమ్మ గుడిలో హుండి చోరీ



**కొత్తగూడెం,నవంబర్ 7(ప్రజాజ్యోతి):** సుజాతనగర్ మండలం రాఘవాపురం గ్రామంలోని అంకమ్మ గుడిలో గురువారం రాత్రి గుర్తుతెలియని దొంగలు హుండీని పగలగొట్టి హుండీలో ఉన్న సుమారు 20వేల రూపాయలు నగదును దొంగలించారు.గుడి పూజారి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి క్లూస్ టీంతో ఆధారాలు సేకరించి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఎవరైనా అనుమానితులు కనిపిస్తే పోలీసు వారికి సమాచారం ఇవ్వగలరని ఎస్సై రమాదేవి తెలిపారు.

## సింగరేణి హెడ్ఆఫీస్లో సామూహిక వందేమాతరం గీతాలాపన





**కొత్తగూడెం సింగరేణి, నవంబర్ 7 – ప్రజాజ్యోతి:** సింగరేణి ప్రధాన కార్యాలయంలో శుక్రవారం ఉదయం 10 గంటలకు వందేమాతర గీతం రచించి నేటికీ 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సంధర్భం గా జిఎం(పర్సనల్) వెల్ఫేర్ అండ్ సిఎస్ఆర్ జి.వి.కిరణ్ కుమార్ అధ్యక్షతన సింగరేణి ప్రధాన కార్యాలయములోని జనరల్ మేనేజర్లు, అధికారులు, ఉద్యోగులు అందరూ కలిసి సామూహిక వందేమాతర గీతాలాపన చేశారు. ఈ సంధర్భముగా పలువురు మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు దేశవ్యాప్తముగా నిర్వహించే సామూహిక వందేమాతర గీతాన్ని ఆలపించాలనే కార్యక్రమంలో భాగముగా సింగరేణి వ్యాప్తముగా అన్నీ ఏరియాలలో ఉదయం 10గంటలకు సామూహిక వందేమాతర గీతాలాపన కార్యక్రమం నిర్వహిస్తున్నామని, స్వాతంత్రోద్యమ సమయం లో భారతీయులను ఏకధాటిపై తేవటం లో ఈ గీతం ఎంతో ముఖ్య పాత్ర వహించినది అని , మాతృభూమిని కీర్తిస్తూ సాగే ఈ గేయాన్ని ప్రముఖ గేయరచయిత బంకిం చంద్ర చటర్జీ నవంబర్7, 1875 న రాశారు అని తెలిపారు. అనంతరం సింగరేణి ప్రధాన కార్యాలయములోని జనరల్ మేనేజర్లు, అధికారులు మరియు ఉద్యోగులు అందరూ కలిసి సామూహిక వందేమాతర గీతాలాపన చేశారు. ఈ కార్యక్రమం లో గుర్తింపు సంఘం (ఏఐటియూసి) బ్రాంచ్ సెక్రటరీ ఎస్.వి.రమణమూర్తి, ప్రాతినిధ్య సంఘం(ఐఎన్టియూసి) కార్పొరేట్ వైస్ ప్రెసిడెంట్ పీతాంబర రావు, కార్పొరేట్ సిఎంఓఏఐ ఉపాధ్యక్షుడు కేశవరావు, జిఎం(పర్సనల్) ఐఆర్ & పిఎం శ్రీమతి కవితా నాయుడు, జిఎం(సోలార్) బి.సీతారామం, జిఎం (ఐ&పిఎం) ఎం.శ్రీహరి, జిఎం(సివిల్) డి.వెంకటేశ్వర్లు, ఎస్ఓటు డైరక్టర్ ఆపరేషన్స్ బి.రవీందర్, డిజిఎం(పర్సనల్) లు బి.శివ కేశవ రావు, ముకుంద సత్యనారాయణ, కార్పోరేట్ లోని వివిధ విభాగాల అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## గాంధీనగర్ లో కార్డెన్ సెర్చ్



**బూర్గంపహాడ్,నవంబర్7(ప్రజా జ్యోతి):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గం పహాడ్ మండలం సారపాక గాంధీనగర్ లో శుక్రవారం తెల్లవారుజామున పోలీసులు కార్డన్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. ఈ సందర్భంగా సరైన పత్రాలు లేని 47 వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న వాహనాలను డీఎస్పీ సతీష్ కుమార్ పరిశీలించి వివరాలు వెల్లడించారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు గాంధీనగర్ లో కార్డెన్ సెర్చ్ నిర్వహించగా సరైన పత్రాలు లేని 42 బైక్‌లు, 5ఆటోలు, గుర్తించి స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. ఈ వాహనాలు ఎక్కడ నుంచి వచ్చాయి అనే విషయాలు పూర్తి దర్యాప్తు అనంతరం వెల్లడి అవుతుందన్నారు. అక్రమంగా నడిచే బెల్ట్ షాపులు, అనుమానితుల గురించి, నార్కోటిక్ డాగ్ తో అనుమానిత ఇండ్లను సోదా చేసి సుమారు రూ.5,000 విలువగల లిక్కర్ ను స్వాధీనం పరుచుకున్నట్లు తెలిపారు. ఇకనుంచి కార్డెన్ సెర్చ్ నిరంతరం కొనసాగనున్నట్లు తెలిపారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాల్లో పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మైనర్ పిల్లలకు తల్లిదండ్రులు వాహనాలు ఇవ్వకుండా జాగ్రత్త వహించాలని కోరారు. వేగంగా వాహనాలు నడపొద్దని, ప్రాణాలు ముప్పులో పడేలా చేయొద్దని సూచించారు. అలాగే యువత మత్తు పదార్థాలకు బానిస కాకుండా జాగ్రత్త పడాలని చెప్పారు. ప్రజలు అనుమానిత వ్యక్తులు కనిపించినా పోలీసులకు సమాచారం అందించాలని డిఎస్పీ సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు మేడ ప్రసాద్,నాగ బిక్షం, దేవ్ సింగ్, సురేష్, మధు ప్రసాద్ కళ్యాణి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## వందేమాతరం పాటకు 150 ఏళ్ల ఘనోత్సవం

- త్రివేణి పాఠశాల విద్యార్థుల శ్రావ్యగానం






**కొత్తగూడెం, నవంబర్ 7 (ప్రజాజ్యోతి):** త్రివేణి పాఠశాలలో వందేమాతరం పాట 150 ఏళ్ల వేడుకలు ఘనంగా నర్వహించబడ్డాయి 1875 లో బంకిమ్ చంద్ర చటర్జీ రాసిన ఈ దేశభక్తి గీతాన్ని మహానుభావుడు రవీంద్రనాథ్ ఠాగూర్ స్వరపరిచారు. దేశభక్తి స్ఫూర్తిని మేల్కొలిపే ఈ చారిత్రక గీతానికి 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా, త్రివేణి సరస్వతి క్యాంపస్ లో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. త్రివేణి పాఠశాల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని,వందేమాతరం గీతాన్ని సమూహంగా ఆలపించారు. విద్యార్థుల గాన సమక్షంలో దేశభక్తి వాతావరణం అలుముకుంది. పాఠశాల నిర్వాహకులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ఈ వేడుకలో పాల్గొని విద్యార్థులను ప్రోత్సహించారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ గొల్లపూడి జగదీష్ మాట్లాడుతూ.. వందేవమాతం గీతం మన జాతి గౌరవానికి ప్రతీక. విద్యార్థులు ఈ విలువలను మనసులో దృఢంగా నాటుకోవాలి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సి.ఆర్.ఓ మురళీ కృష్ణ, ప్రిన్సిపల్ శ్రీనివాస్ సింగ్, నారయణ మూర్తి, నేతాజీ, వైస్ ప్రిన్సిపాల్ సౌజన్య ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ ఉద్యోగులకు పిఆర్సి వెంటనే ప్రకటించాలి

- పెండింగ్ బిల్స్ ను వెంటనే చెల్లించాలి
- టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు చావా రవి



**బూర్గంపహాడ్,నవంబర్ 7(ప్రజా జ్యోతి):** ఉపాధ్యాయ ఉద్యోగులకు పిఆర్సి వెంటనే ప్రక టించాలని,పెండింగ్ బిల్స్ ను వెంటనే చెల్లిం చాలని టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు చావా రవి అన్నారు.బూర్గంపహాడ్ మండలం జిల్లా పరిషత్ పాఠశాల ఉన్నత పాఠశాల సారపాకలో ఉపాధ్యాయులను ఉద్దేశించి టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు చావా రవి మాట్లాడారు. రాష్ట్రంలో పదవి విరమణ చెందిన ఉపాధ్యాయ ఉద్యోగుల గవర్నమెంట్ పెన్షనరీ బెనిఫిట్స్ రెండు సంవత్సరాల పైగా పెండింగ్ లో ఉన్నాయని, వాటిని వెంటనే విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. పెన్షనరీ బెనిఫిట్స్ రాకపోవడం వల్ల పదవీ విరమణ చెందిన ఉపాధ్యాయులు తీవ్ర మానసిక వేదన కు గురవుతున్నారని ఆయన అన్నారు. ఉద్యోగులకు సంబంధించిన జిపిఎఫ్, టి ఎస్ జి ఎల్ ఐ, సరెండర్ లీవ్, లీవ్ ఎన్క్యాష్మెంట్ వంటి ఉద్యోగులకు రావలసిన బిల్లులు కూడా ఒక రెండు సంవత్సరాలు పైగా పెండింగులో ఉన్నాయని వాటికి వెంటనే విడుదల చేయాలని ఆయన కోరారు. అదేవిధంగా పెండింగ్లో ఉన్న ఐదు డి ఎ లు వెంటనే చెల్లించాలని, పిఆర్సిని మంచి ఫిట్మెంట్తో వెంటనే ప్రకటించి అమలు చేయాలని ఆయన అన్నారు.ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులను ఉపాధ్యాయ అర్హత పరీక్ష టెట్ నుండి మినహాయించాలని ఆయన కోరారు.ఈ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి బి. రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు జిల్లా కార్యదర్శిలు ఎం సత్యనారాయణ, ఎస్ శైల జ, ఎస్ విజయ్ కుమార్, బూర్గంపాడు మండల నాయకులు టీవీఎస్ ప్రసాద్, సిహెచ్ శ్రీనివాస్ సీనియర్ నాయకులు, విరజ, డి.సత్య నారాయణ, ప్రభాకర్, వేదవ్యాస్, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు

**కొత్తగూడెం సింగరేణి, నవంబర్ 7 – ప్రజాజ్యోతి:** సింగరేణి కాలరీస్ డిస్ట్రిక్ట్ అసోసియేషన్ ఆధ్వర్యం లో శుక్రవారం నాడు "భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ వ్యవస్థాపక వేడుకలు" కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా జి ఎం(పర్సనల్) వెల్ఫేర్ అండ్ సి ఎస్ ఆర్, సింగరేణి కాలరీస్ డిస్ట్రిక్ట్ సెక్రటరీ జి.వి.కిరణ్ కుమార్ హాజరై భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ పతాకావిష్కరణ చేసి, స్కౌట్స్ ఉద్యమ స్థాపకుడు బేడెన్ పవల్ విగ్రహానికి పూలమాలలు వేశారు. అనంతరం స్కౌట్స్ అండ్ గైడ్స్ కు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రతీ సంవత్సరం నవంబర్ 7 వ తారీఖున భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ ఆవిర్భావ వేడుకలను నిర్వహించుకుంటున్నామని, అందులో భాగముగా ఈ రోజు సింగరేణి కాలరీస్ డిస్ట్రిక్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో "భారత్ స్కౌట్స్ & గైడ్స్ వ్యవస్థాపక" కార్యక్రమాన్ని సింగరేణి సంస్థ వ్యాప్తముగా అన్ని ఏరియా లలో ఘనముగా నిర్వహించుకుంటున్నామని అన్నారు. స్కౌట్స్ ఉద్యమ స్థాపకుడు బేడెన్ పవల్ స్ఫూర్తి, ఆశయాలు, సిద్ధాంతాలనుసరించి మన భారత దేశం లో కూడా స్కౌట్స్ అండ్ గైడ్స్ ను స్థాపించటం జరిగినది అని, ఈ భారత్ అండ్ స్కౌట్స్ నందు విధ్యార్ధులకు దేశ భక్తి , నాయకత్వ లక్షణాలు, సమాజం లో ఒక మంచి పౌరుడుగా ఎలా ఉండాలో, సమాజానికి ఏ విధముగా తోడ్పడాలో , విపత్తుల సమయం లో ధైర్యముగా ముందుకు వెళ్ళి సేవ చేసే విధముగా మొత్తంగా సంపూర్ణ వ్యక్తిత్వ వికాసం అలవరచుకునేలా స్కౌట్స్ అండ్ గైడ్స్ ఉద్యమం దోహద పడుతుందని, అందుకే యువత ను మరింతగా భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ ఉద్యమంలో భాగస్వామ్యం చేయాలని ఇందుకు ప్రతీ ఏడాది సింగరేణి యాజమాన్యం ప్రత్యేక బడ్జెట్ ను కేటాయించి ప్రోత్సహిస్తుందని అన్నారు. అదే విధముగా వందే మాతర గీతం రచించి నేటికీ 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సంధర్భం గా వివిధ పాటశాలల నుండి వచ్చిన స్కౌట్స్ అండ్ గైడ్స్ విధ్యార్ధులు అందరూ కలిసి సాముహిక వందేమాతర గీతాలాపన చేశారు. అనంతరం స్కౌట్స్ అండ్ గైడ్స్ నూతన జిల్లా స్కార్ఫ్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో డి జి ఎం(పర్సనల్) బి.శివ కేశవ రావు, సీనియర్ పి ఓ & సింగరేణి కాలరీస్ డిస్ట్రిక్ట్ అసిస్టెంట్ కమిషనర్ ఎం.శ్రీనివాస్, వెల్ఫేర్ పి ఏ కే.వరప్రసాద రావు, స్కౌట్ మాస్టర్లు, గైడ్స్ క్యాప్టెన్స్ , రోవర్ స్కౌట్ లీడర్స్, రేంజర్స్ లీడర్స్ కొత్తగూడెం లోనిసింగరేణి మహిళా డిగ్రీ & పి జి కళాశా, సింగరేణి పాఠశాల, శ్రీ శారదా విద్యాలయం, ఆర్చిడ్స్ స్కూల్, రోవర్స్ చెందిన దాదాపు మంది స్కౌట్, రోవర్ విద్యార్థులు పాల్గొన్నారు.






## ఏరియా సమస్యలు వెంటనే పరిష్కరించాలి: హెచ్ఎంఎస్



**కొత్తగూడెం (సింగరేణి), నవంబర్ 7, ప్రజాజ్యోతి :** కొత్తగూడెం ఏరియాలో చాలా కాలంగా పెండింగ్ లో ఉన్న కార్మిక సమస్యల పరిష్కారం కోసం హెచ్ఎంఎస్ యూనియన్ ప్రతినిధులు జిఎం షాలెం రాజు కు మెమోరాండం అందజేశారు. సర్ఫేస్ కౌన్సిలింగ్ ను వెంటనే నిర్వహించి, ఏరియాలో గల సర్ఫేస్ ఖాళీలను సీనియార్టీ ఆధారంగా ఈ ఏరియాకు చెందిన కార్మికులతోనే భర్తీ చేయాలని ప్రధాన డిమాండ్ గా యూనియన్ ప్రతినిధులు పేర్కొన్నారు. అదేవిధంగా, మెడికల్ అన్ ఫిట్ అయిన ఉద్యోగుల వారసుల నియామకాలు చాలా కాలంగా వాయిదా పడుతున్నాయని, ఇకపై జాప్యం లేకుండా పోస్టింగ్ లు కల్పించాలని కోరారు. సత్తుపల్లి సమంత ఓ అండ్ ఎం పిట్ ను ప్రైవేటు కాంట్రాక్టర్లకు అప్పగించే ప్రయత్నాలను హెచ్ఎంఎస్ తీవ్రంగా ఖండించింది. సిఎస్పీని కేవలం సింగరేణి శాశ్వత కార్మికులతోనే నడపాలని యూనియన్ స్పష్టం చేసింది. రుద్రంపూర్ ఆర్ సిఎచ్ పీలో ఖాళీలను అక్కడే పనిచేస్తున్న జనరల్ అసిస్టెంట్ కార్మికులకు ప్రమోషన్ల రూపంలో భర్తీ చేయాలని కూడా మెమోరాండంలో పేర్కొన్నారు. యూనియన్ ప్రతినిధుల సమర్పణపై జిఎం సానుకూలంగా స్పందించి, ప్రస్తావించిన అన్ని సమస్యలను త్వరితగతిన పరిష్కరించే చర్యలు చేపడతామని హామీ ఇచ్చారని యూనియన్ ప్రతినిధులు తెలిపారు. ఈ సందర్భంగా హెచ్ఎంఎస్ యూనియన్ జిఎం కి కృతజ్ఞతలు తెలియజేసింది. కార్యక్రమంలో హెచ్ఎంఎస్ ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఆంజనేయులు, ఏరియా బ్రాంచ్ సెక్రటరీ ఆసిఫ్, కార్పొరేట్ వైస్ ప్రెసిడెంట్ అశోక్, సత్తుపల్లి సమంత పిట్ సెక్రటరీ కాకా నరసింహారావు, కిష్టారం పిట్ సెక్రటరీ మొగిని, ఏరియా వర్క్ షాప్ పిట్ సెక్రటరీ కరీం, రుద్రంపూర్ ఆర్ సిఎచ్ పీ ఫిట్ సెక్రటరీ పూర్ణచంద్రరావు (సొసైటీ డైరెక్టర్), పివికే ఫై అసిస్టెంట్ పిట్ సెక్రటరీ నవీన్, హెచ్ఎంఎస్ ఆర్గనైజింగ్ సెక్రటరీ శివ, కన్వీనర్ శ్రీనివాస్, బ్రాంచ్ కోఆర్డినేటర్ అజీమ్, వికే ఓసీ నాయకులు ఫాహీమ్, కన్వీనర్ సాయి సందీప్, ఆర్గనైజర్ మోహన్ రావు, వర్క్ షాప్ నాయకులు ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# దొంగల గ్యాంగ్ అరెస్టు.

- పాల్వంచ పోలీసులను అభినందించిన-ఎస్పీ రోహిత్ రాజు.



**పాల్వంచ(రూరల్),నవంబర్ 7,(ప్రజాజ్యోతి):** పాల్వంచ పట్టణంలో దొంగతనం చేయడానికి ప్రయత్నించిన దొంగల గ్యాంగును అరెస్టు చేసిన పోలీసు సిబ్బందిని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ అభినందించారు. రువారం అర్ధరాత్రి 2 గంటల సమయంలో పాల్వంచ సీఐ సతీష్ తన సిబ్బందితో కలిసి దమ్మపేట సెంటర్ పరిసరాల్లో పెట్రోలింగ్ నిర్వహిస్తున్న సమయంలో, అనుమానాస్పదంగా తిరుగుతున్న రెండు కార్లను ఆపి తనిఖీ చేయగా, కత్తులు,మాస్కులు,ఇనుపరాడ్లు వంటి సాధనాలతో ఉన్న తొమ్మిది మంది దుండగులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. దొంగతనానికి సిద్ధమవుతున్న ఈ గ్యాంగుపై కేసు నమోదు చేసి జైలుకు పంపిన పాల్వంచ పోలీసులు తమ కర్తవ్యాన్ని చిత్తశుద్ధితో నిర్వర్తించారని ఎస్పీ రోహిత్ రాజు ప్రశంసించారు.ప్రజల రక్షణలో బాధ్యతగా విధులు నిర్వర్తించే పోలీసు అధికారులు, సిబ్బంది ఎప్పటికైనా మంచి గుర్తింపు పొందుతారని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో పాల్వంచ డీఎస్పీ సతీష్ కుమార్, సీఐ సతీష్,ఎస్సై సుమన్, కానిస్టేబుళ్లు హుస్సేన్, అబ్బురాములు పాల్గొన్నారు.

# దేశభక్తికి... ఉద్యమకాంక్షకు పర్యాయపదం

- ఐక్యతకు చిహ్నం వందేమాతరం గీతం... బి నాగ రాజు.. మున్సిపల్ కమిషనర్
- నియోజకవర్గ వ్యాప్తంగా సామూహిక వందేమాతర గీతాన్ని ఆలపించిన ప్రజలు, విద్యార్థులు, అధికారులు



**అశ్వారావుపేట, నవంబర్ 07,ప్రజాజ్యోతి :** దేశభక్తికి ఉద్యమకాంక్షకు బంకించంద్ర ఛటర్జీ కలం నుంచి ఉద్భవించిన వందేమాతరం గీతం పర్యాయపదంగా నిలిచి, ఐక్యతకు బాటలు వేసిందని అశ్వారావుపేట మున్సిపల్ కమిషనర్ నాగరాజు అన్నారు స్వాతంత్ర పోరాటానికి బాసటగా నిలిచిన వందేమాతర గీతం బంకించంద్ర ఛటర్జీ రచించి 150 సంవత్సరాలు కావస్తున్న నేపథ్యంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వల ఆదేశాల మేరకు నియోజకవర్గంలోని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలతో పాటు ప్రజలు సైతం సామూహిక వందేమాతర గీతాన్ని ఆలకించారు. అశ్వారావుపేట మున్సిపల్ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కమిషనర్ నాగరాజు మాట్లాడుతూ వందేమాతరం గేయం దేశంపట్ల భక్తి ఆరాధన సేవా ధర్మానికి ప్రత్యేకగా నిలిచిందన్నారు. స్వాతంత్ర ఉద్యమ సాధనకు ఈ గేయం ప్రతి ఒక్కరిని కదిలించిందని, ప్రజలకు ఎంతో ఆత్మవిశ్వాసాన్ని నింపిందన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదాలు జరుగుతున్న... పట్టించుకోరే..?

- గెలిపిస్తే.... గాలికి వదిలేశారు
- పంచుకోవడం, దాచుకోవడం తప్ప అభివృద్ధి పట్టదా ...?
- ప్రజా సమస్యలు పరిష్కరించకపోతే పోరాటం తప్పదు... బిఆర్ఎస్ నియోజకవర్గ ఇన్చార్జ్ మాజీ ఎమ్మెల్యే మెచ్చా



**అశ్వారావుపేట, నవంబర్ 07, ప్రజాజ్యోతి :** ప్రజలు నమ్మకం పెట్టుకుని ఓట్లు వేసి గెలిపిస్తే కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, వారిని గాలికి వదిలేసారని పంచుకుందాం...దాచుకుందాం అనే ఆలోచన తప్ప అభివృద్ధి చేయాలన్న తలంపే లేదని అశ్వారావుపేట మాజీ శాసనసభ్యులు బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ మెచ్చా నాగేశ్వరరావు మండిపడ్డారు. పార్టీ జిల్లా అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే రాగా కాంతారావు పిలుపుమేరకు మాజీ ఎమ్మెల్యే మెచ్చా ఆధ్వర్యంలో నియోజకవర్గం లోనే 5 మండలాల నాయకులు అశ్వారావుపేట ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయాన్ని ముట్టడించారు ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మెచ్చా మాట్లాడుతూ నియోజకవర్గ కేంద్రమైన అశ్వారావుపేటలో అభివృద్ధి పేరుతో అరాచకంగా వ్యవహరిస్తున్నారని రూ.23 కోట్లతో సెంట్రల్ లైటింగ్ పనులకు అప్పటి ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తే రెండు సంవత్సరాలు దాటిన ఆ పనులు పూర్తి చేయలేకపోయారన్నారు. పట్టణంలోని నివసించే ప్రజలు, వ్యాపారస్తులు చుట్టుపక్కల గ్రామాల నుంచి వచ్చే వారు నిత్య నరకం చూస్తున్నారన్నారు. భారీ వాహనాల రాకపోకలతో ప్రమాదాలు జరుగుతున్న పట్టించుకోకపోవడం ఈ ప్రభుత్వ ప్రజాప్రతినిధులకే చెల్లిందన్నారు. గిరిజన గ్రామాలలో చెత్త సేకరించే ట్రాక్టర్ల ను కూడా నడప లేకపోవడం, కనీస అవసరాలు అయినా మంచినీరు, వీధిలైట్లు వంటి వాటిని కూడా అందించే పరిస్థితిలో ప్రభుత్వం లేకపోవడం సిగ్గుచేటన్నారు. మణుగూరులో బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని, భయానక వాతావరణం సృష్టించడం ద్వారా కాంగ్రెస్ పార్టీ ప్రజలలో విశ్వాసనీయతను కోల్పోతుందని వారే బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. గత ప్రభుత్వంలో మంజూరై మొదలైన పనులను వెంటనే పూర్తి చేయాలని మీరు కొత్త పనులను ప్రారంభించకపోయినా అప్పటి పనులు పూర్తి చేయకపోతే పోరాటం తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పలువురు మాజీ ప్రజా ప్రతినిధులు బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు, కార్యదర్శులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# లైసెన్సులు లేకుండా విక్రయాలు జరుపవద్దు



**ఇల్లందు, నవంబర్ 7, ప్రజాజ్యోతి:** లైసెన్సులు లేకుండా ఎలాంటి విక్రయాలు జరపవద్దని ఇల్లందు మార్కెట్ యార్డ్ గ్రేడ్ 3 కార్యదర్శి ఈ నరేష్ కుమార్ సూచించారు. శుక్రవారం కారేపల్లిలో లైసెన్సు లేకుండా పత్తి వ్యాపారం చేస్తున్న దుకాణాల వద్దకు వెళ్లి నోటీసులు జారీ చేసి మార్కెట్ ఫీజును వసూలు చేసినట్టు గ్రేట్ 3 కార్యదర్శి తెలిపారు. ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా లైసెన్స్ ఉంటేనే విక్రయాలు మార్కెట్ అభివృద్ధికి సహకరించాలని కోరారు. కార్యక్రమంలో సిబ్బంది రంజిత్, మధు, రమేష్, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక ఇబ్బందులతో ఆర్ఎంపి వైద్యుడు ఆత్మహత్య

**అశ్వారావుపేట, నవంబర్ 07, ప్రజాజ్యోతి :** ఆర్థిక ఇబ్బందుల నేపథ్యంలో ఓ ఆర్ఎంపి వైద్యుడు తన క్లినిక్ లో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న ఘటన పట్టణంలో చోటుచేసుకుంది. అదనపు ఎస్సై అఖిల తెలిపిన వివరాలు ప్రకారం పట్టణంలోని పాత ఆంధ్రాబ్యాంక్ రోడ్ లో సర్కార్ న్యూటన్ కుమార్ అనే ఓ ఆర్ఎంపి వైద్యుడు మొలల వ్యాధులకు చికిత్స అందిస్తూ జీవనం సాగిస్తున్నాడు. ఆయనకు భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు. మద్యానికి బానిసగా మారిన వైద్యుడు న్యూటన్ ఇంటి అవసరాలను సైతం తీర్చే పరిస్థితి లేకుండా పోయింది. భార్య ఇంట్లోకి కావలసిన నిత్యావసరాలను అడుగుతున్న సమయంలో తరచూ గొడవలు జరుగుతూ ఉండేయని శుక్రవారం మద్యం సేవించి క్లినిక్ కి వచ్చి ఫ్యానుకు ఉరివేసుకొని సూసైడ్ చేసుకున్నట్లు తెలిపారు. గమనించిన స్థానికులు కుటుంబ సభ్యులకు, పోలీసులకు సమాచారం ఇచ్చారు. సంఘటనా స్థలానికి చేరుకున్న ఎస్సై అఖిల వివరాలు సేకరించి మృతుడి భార్య రీనా ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# జవాన్ పై ఎలుకుబంటి దాడి





**చర్ల, నవంబర్ 07:(ప్రజాజ్యోతి ):** తెలంగాణ చర్ల సరిహద్దు రాష్ట్రమైన ఛత్తీస్గఢ్ బీజాపూర్ జిల్లాలో కొనసాగుతున్న నక్సల్ వ్యతిరేక ఆపరేషన్ సందర్భంగా గురువారం జిల్లా పోలీసు దళానికి చెందిన ఒక జవాన్ ఏలుకు బంటి దాడిలో తీవ్రంగా గాయపడ్డాడు. దట్టమైన అడవులు కొండలతో కర్రెగుట్ట అటవీ ప్రాంతంలో ఈ సంఘటన జరిగింది. అధికారుల సమాచారం ప్రకారం, గాయపడిన జవాన్ ఆపరేషన్ బృందంతో కలిసి సెర్చ్ ఆపరేషన్ లో ఉన్న వెట్టి కన్నగా గుర్తించారు. అకస్మాత్తుగా పొదల నుండి ఒక ఎలుగుబంటి బయటకు వచ్చి అతనిపై దాడి చేసింది. వెట్టి కన్న కాలికి తీవ్ర గాయాలు కావడంతో తోటి జవాన్ లు వెంటనే ఎలుగుబంటిని తరిమి గాయపడిన జవాన్ సురక్షితంగా తీసుకెళ్లారు. ఆ సంఘటన గురించి ఉన్నతాధికారులకు సమాచారం అందిన వెంటనే జిల్లా ప్రధాన కార్యాలయం నుండి ఒక హెలికాప్టర్ లో గాయపడిన సైనికుడిని బీజాపూర్ జిల్లా ఆసుపత్రికి తీసుకువచ్చారు. ప్రథమ చికిత్స అందించిన తర్వాత వైద్యులు అతనికి మెరుగైన చికిత్స కోసం రాయ్ పూర్ కు రిఫర్ చేశారు. బస్తర్ డివిజన్ లోని ఏడు జిల్లాలైన బీజాపూర్, సుక్మా, దంతేవాడ, నారాయణ్ పూర్, కొండగావ్, బస్తర్ మరియు కాంకేర్ అడవులలో నక్సల్ వ్యతిరేక కార్యకలాపాలు కొనసాగుతున్నాయని పోలీసు అధికారులు తెలిపారు. ఈ ప్రాంతాల్లో ఆపరేషన్ల సమయంలో, భద్రతా దళాలు నక్సలైట్లతో పాటు ఎలుగుబంట్లు, అడవి పందులు పాములు వంటి అడవి జంతువుల నుండి ప్రమాదాలను ఎదుర్కొంటున్నారని అధికారులు తెలిపారు .